
సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి తుమ్మల

కో-ఆపరేటివ్ రంగం బలోపేతానికి కృషి : తుమ్మల

రాంనగర్, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కో-ఆపరేటివ్ రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వపరంగా కృషి చేస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. కో-ఆపరేటివ్ రంగం అభివృద్ధికి ఉద్యోగులు కూడా కృషి చేయాలన్నారు. శనివారం బాగ్‌లింగంపల్లిలోని ఆర్టీసీ కల్యాణ మండపంలో ఆలిండియా కో-ఆపరేటివ్ బ్యాంక్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ 8వ జాతీయ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. తుమ్మల మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి తాము ఇచ్చిన హామీల అమలు కోసం కృషి చేస్తున్నామన్నారు. ఎర్రజెండా లేకపోతే ఈ ట్రేడ్ యూనియన్స్ కూడా లేవని గుర్తు చేశారు. కో-ఆపరేటివ్ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగుల డిమాండ్లు ఆమోదయోగ్యమైనవని, పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ కో-ఆపరేటివ్ బ్యాంకులు రైతులకు ఎంతో మేలు చేస్తున్నాయన్నారు. ప్రభుత్వ బ్యాంకులతోపాటు కో-ఆపరేటివ్ బ్యాంకులను కూడా బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఏఐబీఈఏ జాతీయ కార్యదర్శి బి.ఎస్.రాంబాబు, ఆలిండియా కో-ఆపరేటివ్ బ్యాంక్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ.సురేందర్, నాయకులు మహేందర్‌రెడ్డి, నాగభూషణయ్య, డాక్టర్ మురళీధర్, దేవేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

‘బ్రెడ్ విన్నర్ స్కీం’లో అందరికీ ఉద్యోగం కల్పించాలి

హైదరాబాద్, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): సర్వీసులో ఉండి చనిపోయిన కార్మికుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించే ‘బ్రెడ్ విన్నర్ స్కీం’లో దరఖాస్తుదారులందరికీ అర్హతల ఆధారంగా ఉద్యోగం ఇవ్వాలని ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు వీరాంజనేయులు, ప్రధానకార్యదర్శి వీఎస్‌రావు విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్‌కు శనివారం వారు వినతిపత్రం ఇచ్చారు. సుమారు దశాబ్దకాలంగా ఆర్టీసీ విస్తరణ నిలిచిపోవడంతో బ్రెడ్ విన్నర్ స్కీంను అమలు చేయలేదని గుర్తు చేశారు. ఇటీవల కొంతమందిని రెగ్యులర్ ప్రాతిపదికన కాకుండా మూడేళ్ల కన్సాలిడేటెడ్ పేతో తీసుకున్నారని వారు పేర్కొన్నారు.

గుజరాత్‌లోని గాంధీనగర్ ఐఐటీతో ఈసీఐఎల్ ఒప్పందం

కుషాయిగూడ, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): ఈసీఐఎల్ సంస్థ మరో భారీ పరిశోధన ప్రాజెక్టును దక్కించుకుంది. గుజరాత్ గాంధీనగర్‌లోని ఐఐటీతో అటానమస్ నేవిగేషన్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్/మెషీన్‌లెర్నింగ్ (ఏఐ/ఎంఎల్) అప్లికేషన్‌ల రూపకల్పన, సెక్యూరిటీ విభాగానికి సంబంధించి ఇమేజ్ ప్రాసెసింగ్ టెక్నిక్స్ అంశాలలో సంయుక్తంగా పరిశోధనలు చేసేందుకు అంగీకరించింది. ఈమేరకు శనివారం గాంధీనగర్ ఐఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ రజత్ మూనా, ఈసీఐఎల్ పర్సనల్ డైరెక్టర్ డాక్టర్ అనేష్ కుమార్ శర్మ పరస్పరం ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. కాగా, ఈనెల 16న గాంధీనగర్ ఐఐటీలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రొఫెసర్ ఇన్‌చార్జ్ డాక్టర్ పి.మెహరోత్రా, ఈసీఐఎల్ జనరల్ మేనేజర్ సి.మురళీధర్ ఈ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు.

ఇంకా షాక్‌లోనే.. (5వ పేజీ తరువాయి)

ఫలితం లేకుండా పోయింది.’ అంటూ తల్లి గీత కన్నీటి పర్యంతమవుతున్నారు. ఆమె ఇక లేదన్న వాస్తవాన్ని జీర్ణించుకోలేక దుఃఖసాగరంలో మునిగిపోతున్న తల్లి గీతను చూసి ప్రతి ఒక్కరి గుండె తరుక్కుపోతోంది.

దుఃఖ సంద్రంలో నివేదిత

లాస్య నందిత సగం ప్రాణంగా, మంచి అక్కగా అందరికీ సుపరిచితురాలైన నివేదిత పరిస్థితి మరీ దయనీయంగా మారింది. లాస్య మరణ వార్త విన్నప్పటి నుంచి నివేదిత రోదిస్తూనే ఉన్నారు. ఎవరి కనిపించినా, ఎవరు పలకరించినా దుఃఖం కట్టలు తెంచుకుంటోంది. కార్ఖానలోని సాయన్న నివాసానికి వచ్చే ప్రతి ఒక్కరినీ అక్కా, చెల్లెళ్లు నివేదిత, లాస్య నందితలు ఆప్యాయంగా పలకరిస్తుంటారు. లాస్య మృతితో నివేదిత దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆ క్షణం నుంచి ఈ క్షణం వరకూ రోదిస్తూనే ఉన్నారు. సాయన్న ఇంట్లో కాలు పెట్టగానే నవ్వుతూ దర్శనమిచ్చే అక్కాచెల్లెళ్లలో చెల్లి ఇక లేదన్న వాస్తవాన్ని జీర్ణించుకోలేక జనం కూడా నిర్వేదానికి గురవుతున్నారు.

యూజీసీ నిబంధనల ప్రకారమే పదోన్నతులు

తార్నాక, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): సీనియర్ ప్రొఫెసర్ల పదోన్నతుల్లో అక్రమాలు జరిగాయంటూ పలు దినపత్రికల్లో వస్తున్న వార్తలు నిరాధారమైనవని ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.లక్ష్మీనారాయణ స్పష్టం చేశారు. ఈ మేరకు ఓయూలోని గెస్ట్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యూజీసీ నిబంధనలకు అనుగుణంగానే పదోన్నతుల ప్రక్రియ జరిగిందన్నారు. జీవో నెం.15 అనుసరించి, యూజీసీ నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటించామన్నారు. ఏమైనా అనుమానాలుంటే అడ్మినిస్ట్రేటివ్ అధికారులను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రతిష్ఠను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా

యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): అంతరాయం లేకుండా విద్యుత్‌ను సరఫరా చేయాలని ఆపరేషన్ డీఈ నరేందర్‌రెడ్డి సిబ్బందిని ఆదేశించారు. యూసుఫ్‌గూడలోని విద్యుత్ సెక్షన్ కార్యాలయంలో శనివారం సాయంత్రం విద్యుత్ సరఫరాపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఆపరేషన్ డీఈ నరేందర్‌రెడ్డి సిబ్బందికి పలు సూచనలు చేశారు. విద్యుత్ సరఫరా నిరంతరాయంగా సాగాలని, ఏ మాత్రం అలసత్వం వహించినా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అమీర్‌పేట ఏడీఈ ప్రేమ్‌కుమార్, యూసుఫ్‌గూడ ఏఈ జాన్‌పీటర్, కృష్ణానగర్ ఏఈ తిరుపతిరావు, అమీర్‌పేట ఏఈ సాంబశివరావు, సబ్ ఇంజనీర్లు, లైన్‌మెన్‌లు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

బంజారాహిల్స్, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ సైన్స్ డే సందర్భంగా ఎల్లారెడ్డిగూడ రేడియంట్ హైస్కూల్‌లో శనివారం ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ ప్రదర్శనను డీఈవో సాల్మన్‌రాజ్, జిల్లా సైన్స్ అధికారి ధర్మేందర్ ప్రారంభించారు. వివిధ తరగతులకు చెందిన విద్యార్థులు కాలుష్య నివారణ, భవిష్యత్ నగరాలు ఎలా ఉండాలి, నిత్యజీవితంలో సైన్స్ వల్ల జరిగే ఉపయోగాల నమూనాలు అబ్బురపరిచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ షేక్‌అహ్మద్ షరీఫ్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


సందర్శకులకు నమూనాల గురించి వివరిస్తున్న రేడియంట్ హైస్కూల్ విద్యార్థులు

మానవ జీవితంతో సైన్స్ ముడిపడి ఉంది

పంజాగుట్ట, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): మానవ జీవితంతో సైన్స్ ముడిపడి ఉందని ఖైరతాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేంద్రకుమార్ అన్నారు. శనివారం కళాశాల ఆవరణలో సైన్స్ డే ఉత్సవాల్లో భాగంగా రంగోలీ పోటీలను నిర్వహించారు. బీఎస్సీ విద్యార్థులు నలుగురి చొప్పున 24 బృందాలుగా ఏర్పడ్డారు. మానవ జీవితంతో సైన్స్ ఎలా ముడిపడి ఉందో చెప్పే కళను విద్యార్థులు వివిధ రూపాల్లో ప్రదర్శించారు. ఈ ఉత్సవాల్లో కళాశాల సైన్స్ క్లబ్ కన్వీనర్ రవీందర్ రెడ్డి, రంగోలీ కమిటీ సభ్యులు డాక్టర్ విజయ, డాక్టర్ రాధిక, స్వర్ణ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆత్మవిశ్వాసమే విద్యార్థులకు కొండంత అండ

ఓరియంటేషన్ శిక్షణలో ఉన్నతాధికారులు


ఓరియంటేషన్ శిక్షణలో అధికారులు

బంజారాహిల్స్, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): హాస్టల్ విద్యార్థులకు ఆత్మవిశ్వాసం, చైతన్యమే కొండంత అండ అని ఎంసీఆర్ హెచ్ఆర్డీ డీజీ, తెలంగాణ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ శశాంక్ గోయల్, షెడ్యూల్డ్ కులాల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎన్.శ్రీధర్, కమిషనర్ రాహుల్ బొజ్జ అన్నారు. ఇటీవల సంక్షేమ గృహాల్లో జరుగుతున్న వరస సంఘటనలపై డాక్టర్ ఎంసీఆర్ హెచ్ఆర్డీ ప్రాంగణంలో ఆదివారం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారులకు ఒకరోజు ఓరియంటేషన్ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ ఐఏఎస్ అధికారులు మాట్లాడుతూ హాస్టల్ విద్యార్థుల విద్య, వైద్యం, ఆరోగ్య సమస్యల విషయంలో ఎప్పటికప్పుడూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ డైరెక్టర్ డి.ఉమాదేవి, జాయింట్ డైరెక్టర్ బి.శ్రీనివాస్ రెడ్డి, కో-ఆర్డినేటర్ డాక్టర్ జి.కందుకూరి ఉషారాణి, అసోసియేట్ ప్రొఫెసర్లు డాక్టర్ జి.పద్మజ, డాక్టర్ పి.స్వాతి, సైకాలజిస్ట్ సమత తదితరులు పాల్గొన్నారు.

బ్యాటరీ వీల్ చైర్ — పాఠశాల విద్యార్థి తయారీ


బ్యాటరీ వీల్‌చైర్‌తో విద్యార్థి ఇంద్రజిత్

బోయినపల్లి, ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి): ప్రతిష్ఠాత్మక 2024 రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ పోటీలకు సెయింట్ పీటర్స్ ఉన్నత పాఠశాల బోయినపల్లికి చెందిన 10వ తరగతి విద్యార్థి ఇంద్రజిత్ ఎంపికయ్యాడు. ఇన్‌స్పైర్ మనక్ పేరిట రాష్ట్రస్థాయి ప్రతిభా అవార్డుల ప్రదానోత్సవాలను సీబీఎస్ఈ జాతీయ విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. ఈ క్రమంలో 2023 వరకు తెలంగాణలోని సీబీఎస్ఈ పాఠశాలలో చదువుతున్న 127మంది ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఇటీవల ఆన్‌లైన్ విధానంలో ఎంపికచేశారు. అందులోంచి రెండురోజుల క్రితం అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 13 మందిని రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారు. అందులో సెయింట్ పీటర్స్ పాఠశాల విద్యార్థి ఇంద్రజిత్ తయారు చేసిన బ్యాటరీతో నడిచే వీల్ చైర్‌ను ఇన్‌స్పైర్ సైన్స్ పోటీల నిర్వాహకులు టాప్ వన్‌గా ఎంపిక చేశారు. ముఖ్యఅతిథులుగా పాల్గొన్న జిల్లా విద్యాశాఖ అధికారులు ధర్మేందర్‌రావు, ఆర్.రోహిణి, పాఠశాల యాజమాన్యం, సెయింట్ పీటర్స్ ఉన్నత పాఠశాల అధిపతి అల్ఫోన్స్‌రెడ్డి, అకాడమి డైరెక్టర్ టి.అరుణరెడ్డి ఇంద్రజిత్‌ను ఘనంగా అభినందించి సత్కరించారు.

చిరు, వీధి వ్యాపారుల నుంచి మామూళ్లు వసూలు చేసే వారిపై కఠిన చర్యలు

పంజాగుట్ట, ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి): చిరు, వీధి వ్యాపారులను బెదిరించి మామూళ్లు, డబ్బులు వసూలు చేసే వారిపై కఠిన చర్య లు తీసుకుంటామని పంజాగుట్ట పోలీస్ సబ్ డివిజన్ ఏసీపీ ఎస్.మోహన్ కుమార్ హెచ్చరించారు. శనివారం రాత్రి పంజాగుట్ట పీఎస్ పరిధిలోని శాలివాహన నగర్ కమ్యూనిటీ హాల్‌లో వీధి వ్యాపారులు, చిరువ్యాపారులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ చిరు, వీధి వ్యాపారుల నుంచి రౌడీషీటర్లు, బస్తీనాయకులు ఎవరైనా మామూళ్లు, హఫ్తాలు వసూళ్లు చేసినా, డబ్బులు డిమాండ్ చేసి తీసుకున్నా, అలాంటి వారిపై ఫిర్యాదు చేయాలని సూచించారు. పంజాగుట్ట ఏసీపీ ఎస్.మోహన్ కుమార్ మొబైల్ నెంబర్ 8712660406, పంజాగుట్ట ఇన్‌స్పెక్టర్ శోభన్-8712660498, మధురానగర్ ఇన్‌స్పెక్టర్ ఎస్.సైదులు-8712661591కు ఫోన్‌చేసి ఫిర్యాదు చేయాలన్నారు.

ఇళ్లలోనే తడి, పొడి చెత్తను వేరుచేయాలి

పంజాగుట్ట, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): ఇళ్లలోనే తడి, పొడి చెత్తను వేరు చేయాలని జీహెచ్ఎంసీ సర్కిల్ 19 డీఎంసీ సేవా ఇస్లావత్ సూచించారు. శనివారం సర్కిల్ కార్యాలయంలో వెంగళరావునగర్ కార్పొరేటర్ దేదీప్య, ఏఎంహెచ్ఓ రవి, రాంకీ ఇన్‌చార్జి సిరాజ్, స్వచ్ఛ ఆటో రిక్షా నిర్వాహకులు, ఎస్ఎఫ్ఏలతో ఆయన సమావేశమయ్యారు. అన్ని విభాగాల మధ్య సమన్వయం ఉండాలని కార్పొరేటర్ సూచించారు. స్వచ్ఛ ఆటోల ద్వారా ప్రతి ఇంటి నుంచి చెత్తను సేకరించాలని, గ్రీన్‌వేస్ట్‌కు ఒక వాహనాన్ని ఇవ్వాలని ఆమె కోరారు.

ఏ రంగంలో ఉన్నా మానవతా విలువలు పాటించాలి

హీరో భానుచందర్, మాజీ ఎమ్మెల్యే వేణుగోపాలచారి


అవార్డ్స్ పొందిన వారితో సినీ హీరో భానుచందర్ తదితరులు

బేగంపేట, ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి): ఏ రంగంలో ఉన్నా మానవతా విలువలను పాటించినప్పుడే ఆ వ్యక్తికి, సంస్థకు గుర్తింపు వస్తుందని సినీహీరో భానుచందర్, మాజీ ఎమ్మెల్యే వేణుగోపాలచారి, విశ్రాంత ఐఏఎస్, విద్యావేత్త లక్ష్మీకాంతం, ఇండియన్ రోలర్ స్కేటర్ అనూప్ యమా అన్నారు. శనివారం బేగంపేట కంట్రీక్లబ్‌లో తెలంగాణ బిగ్గెస్ట్ బ్రాండ్ అవార్డ్స్-24 కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. గ్లోబల్ పినాకిల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు రంగాలకు చెందిన నిపుణులకు అవార్డులను భానుచందర్, వేణుగోపాల్‌చారి, లక్ష్మీకాంతం, అనూప్ యమా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యక్తులు, సంస్థలు సేవాభావాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిగ్గెస్ట్ బ్రాండ్ అవార్డ్స్-24 డైరెక్టర్ రిషిత రుమళ్ల తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్ పురుషుల వర్క్‌షాప్

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): సొసైటీ ఫర్ ట్రాన్స్‌మన్ యాక్షన్ అండ్ రైట్స్(స్టార్) దక్షిణ భారతదేశస్థాయి ట్రాన్స్ పురుషుల వర్క్‌షాప్‌ను ఉప్పల్‌లో శనివారం నిర్వహించారు. నేటి పరిస్థితుల్లో ట్రాన్స్‌జెండర్ వ్యక్తులకు హక్కులపై సరైన అవగాహన లేకపోవడంతో మానసిక ఒత్తిడి, శారీరక సమస్యలు పెరుగుతున్నాయని పలువురు అభిప్రాయపడ్డారు. డా.ఆశిష్ చౌహాన్, డా.మాలతి, డా.రెజినాల్డ్ డిలామ్, డా.కిరణ్‌కుమార్‌లు ట్రాన్స్ పురుషులకు మానసిక, శారీరక ఆరోగ్య సమస్యలపై పలు సూచనలు చేశారు.

రైల్వేస్టేషన్ల ఆధునికీకరణ

ఎయిర్‌పోర్టుల తరహాలో

26న ప్రధాని చేతుల మీదుగా శంకుస్థాపన

హైదరాబాద్, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): ఎయిర్ పోర్టుల తరహాలో రైల్వే స్టేషన్లను ఆధునికీకరించనున్నట్టు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ తెలిపారు. జోన్ పరిధిలో సుమారు రూ.1800 కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదించిన, పూర్తి చేసిన పనులకు ఫిబ్రవరి 26న ప్రధాని నరేంద్రమోదీ శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్నట్టు ఆయన చెప్పారు. శనివారం రైల్ నిలయంలో అరుణ్‌కుమార్ జైన్ విలేకరులతో మాట్లాడుతూ తమ జోన్ పరిధిలో సుమారు రూ.925 కోట్ల వ్యయంతో 57 రైల్వే స్టేషన్‌లను ఆధునికీకరించనున్నట్టు తెలిపారు. ఇందులో తెలంగాణలో 15స్టేషన్లు, ఆంధ్రప్రదేశ్‌లో 34 స్టేషన్లను అమృత్ స్టేషన్‌ల కింద అభివృద్ధి చేయనున్నట్టు వివరించారు. తెలంగాణలో చేపట్టనున్న అమృత్‌స్టేషన్ల అభివృద్ధి కోసం రూ.230 కోట్లకు పైగా నిధులు వ్యయం చేయనున్నారు.

ప్రత్యేక ఉపాధ్యాయులను క్రమబద్ధీకరించాలి

పంజాగుట్ట, ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖ సమగ్ర శిక్షలో భవిత కేంద్రాలలో విధులు నిర్వహిస్తున్న ప్రత్యేక ఉపాధ్యాయులను క్రమబద్ధీకరించాలని తెలంగాణ ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ టీచర్స్ అసోసియేషన్(టీఐఈఆర్టీఏ) విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు బోయ శ్రీనివాసులు, రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ తదితరులు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ 20 సంవత్సరాల నుంచి విధులు నిర్వహిస్తున్న ప్రత్యేక విద్య ఉపాధ్యాయులను క్రమబద్ధీకరించి, మిగిలిన పోస్టులను నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయాలని కోరారు. తమ వినతిపై సీఎం సానుకూలంగా స్పందించారని చెప్పారు. అసోసియేషన్ ప్రధానకార్యదర్శి కె.విజయాచారి, కోశాధికారి సీహెచ్.దామోదరాచారి, వ్యవస్థాపక అధ్యక్షుడు మల్లేష్ గౌడ్, సునీత, జయలక్ష్మి, జిల్లాల నాయకులు పాల్గొన్నారు.


సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన తెలంగాణ ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు

సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగమంటూ మోసం

● **ఇద్దరి అరెస్ట్.. మరొకరు పరార్**


శివప్రసాద్


రంగాపార్థుడు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): నకిలీ ఆఫర్ లెటర్‌లు సృష్టిస్తూ ఎంతో మంది నిరుద్యోగులను బురిడీ కొట్టించి భారీగా డబ్బులు దండుకున్న ఇద్దరు నిందితులను సైబరాబాద్ సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు. మరో వ్యక్తి పరారీలో ఉన్నాడు. వివరాలు ఇలా.. ప్రకాశం జిల్లా మద్దిపాడు ప్రాంతానికి చెందిన ముచ్చు శివప్రసాద్(32), ధన్‌రాజ్, బట్టగిరి రంగాపార్థుడు(26)లు డబ్ల్యుఎస్ఎస్ గ్లోబల్ సర్వీసెస్ పేరిట ఉన్న కంపెనీని.. అదే పేరిట ఆన్‌లైన్‌లో సృష్టించి జాబ్‌ఫ్రాడ్‌కు తెరలేపారు. నకిలీ ఆఫర్ లెటర్‌లు సృష్టించి నిరుద్యోగుల నుంచి భారీగా డబ్బులు దండుకుంటున్నారు. ఓ బాధితుడికి గత నెల 26న ఓ కాల్ వచ్చింది. డబ్ల్యుఎస్ఎస్ గ్లోబల్ సర్వీసెస్‌లో అసోసియేట్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ జాబ్ ఉందని, ఆసక్తి ఉంటే సర్టిఫికెట్లు పంపించాలని సూచించారు. ఉద్యోగం రావాలంటే రూ. 1.60 లక్షలు చెల్లించాల్సి ఉంటుందని.. తొలుత రూ. 20 వేలు, ఆఫర్ లెటర్ వచ్చిన తర్వాత మిగతా డబ్బులు చెల్లించాల్సి ఉంటుందని మరో కాల్ ద్వారా వివరించారు. వారు చెప్పినట్టే రూ. 20వేలు వారు చెప్పిన ఖాతాకు బాధితుడు పంపించేశాడు. మరుసటి రోజే ఇంటర్వ్యూ ఉందని, ఆన్‌లైన్‌లో ఇంటర్వ్యూ చేసినట్లు నటించి అతడు సెలెక్ట్ అయినట్లు మరుసటి రోజు(జనవరి 27న) ప్రకటించేశారు. జనవరి 29న అతడి చేతికి నకిలీ ఆఫర్ లెటర్ కూడా వచ్చేసింది. బాధితుడు నిజమని మిగతా డబ్బులు కూడా ఇచ్చేశాడు. ఆ తర్వాత హైటెక్ సిటీ అడ్రస్‌తో ఉన్న డబ్ల్యు ఎస్ఎస్ గ్లోబల్ సర్వీసెస్ పేరిట కంపెనీ ఉన్న అడ్రస్‌కు వెళ్లగా అక్కడి అధికారులు ఆ లెటర్ తమది కాదని.. ఎవరో మోసం చేశారని స్పష్టం చేశారు. అతడికి కాల్స్ వచ్చిన నెంబర్లకు కాల్ చేయగా ఎవరూ స్పందించలేదు. మోసపోయానని గ్రహించిన బాధితుడు సైబర్‌క్రైం పోలీసులను ఆశ్రయించాడు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు శివప్రసాద్, రంగాపార్థుడును అరెస్టు చేశారు. వారి నుంచి మూడు సెల్‌ఫోన్‌లు, ల్యాప్‌టాప్, బ్యాంక్ పాస్‌బుక్, రూ.25వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. మరో నిందితుడు ధన్‌రాజ్ కోసం గాలిస్తున్నారు. నిందితులపై ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో 12 కేసులు నమోదైనట్లు పోలీసులు గుర్తించారు. బాధితులు ఇంకా చాలామంది ఉంటారని.. వారు కూడా ముందుకు వచ్చి ఫిర్యాదులు చేయాలని పోలీసులు సూచించారు.


డిప్యూటీ సీఎం విక్రమార్కకు ఆహ్వాన పత్రం అందజేస్తున్న జోష్ అవార్డుల కమిటీ నిర్వాహకులు

మార్చి 20న జోష్ నంది అవార్డుల ప్రదానోత్సవం

బంజారాహిల్స్, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): జోష్‌సౌత్ ఇండియన్ నంది అవార్డుల ప్రదానోత్సవం మార్చి 20న రవీంద్రభారతిలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు అవార్డుల కమిటీ తెలిపింది. ఈ మేరకు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను శనివారం కలిసి ఆహ్వానపత్రాన్ని అందజేసింది. ఈ సందర్భంగా అవార్డ్స్ నిర్వాహకుడు సంజోష్ తగరం మాట్లాడుతూ గడిచిన పది సంవత్సరాల్లో అనేక సినిమాల నిర్మాణం జరిగిందని, కానీ అప్పటి ప్రభుత్వం ఎటువంటి అవార్డులనూ అందించలేదని తెలిపారు. సినీ పరిశ్రమలో విశేషంగా రాణిస్తున్న వారిని ప్రోత్సహించేందుకు వివిధ విభాగాల్లో ఈ అవార్డులను ప్రదానం చేస్తామని చెప్పారు. కాంగ్రెస్ మంత్రులందరినీ ఆహ్వానించినట్లు పేర్కొన్నారు.

బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కోశాధికారిగా తాత రవి



యూసుఫ్‌గూడ, ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి): యూసుఫ్‌గూడ కృష్ణానగర్‌కు చెందిన తాత రవి బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కోశాధికారిగా నియమితులయ్యారు. తనకు రాష్ట్ర స్థాయి పదవి ఇచ్చిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్, జూబ్లీహిల్స్ నాయకులు కుంబాల గంగరాజు, ప్రేమ్‌కుమార్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర స్పోర్ట్స్ పర్సన్‌గా గోవింద్ రాథోడ్



అమీర్‌పేట, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర స్పోర్ట్స్ పర్సన్‌గా ఎస్ఆర్‌నగర్‌కు చెందిన గోవింద్ రాథోడ్ ఎన్నికయ్యారు. రాష్ట్ర అధ్యక్షుడు కళ్యాణ్ నాయక్ శనివారం నియామక పత్రాన్ని ఆయనకు అందజేశారు.

గ్రేటర్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా శ్యాంసుందర్


రోహిన్‌రెడ్డి నుంచి నియామకపత్రం అందుకుంటున్న శ్యాంసుందర్

బంజారాహిల్స్, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): బంజారాహిల్స్ రోడ్ నెం.2 ఇందిరానగర్ బస్తీకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత చిన్నపట్ల శ్యాంసుందర్ గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ సి.రోహిణ్‌రెడ్డి బంజారాహిల్స్‌లోని ఆయన నివాసంలో శనివారం జరిగిన కార్యక్రమంలో శ్యాంసుందర్‌కు నియామక పత్రం అందజేశారు. రోహిణ్‌రెడ్డి మాట్లాడుతూ పార్టీకోసం కష్టపడే కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీ గుర్తిస్తూనే ఉంటుందన్నారు.

బీజేపీ జూబ్లీహిల్స్ అసెంబ్లీ కో కన్వీనర్‌గా శాంతికుమార్



బంజారాహిల్స్, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): బీజేపీ జూబ్లీహిల్స్ నియోజకవర్గం అసెంబ్లీ కో కన్వీనర్‌గా ఎల్లారెడ్డిగూడకు చెందిన అంతారం శాంతికుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం పార్టీ సెంట్రల్ జోన్ అధ్యక్షుడు గౌతమ్ రావు నియామక పత్రాన్ని అందజేశారు.



అడ్మిషన్ల బ్రోచర్‌ను విడుదల చేస్తున్న యూనివర్సిటీ నిర్వాహకులు

అమెరికా వేలాండ్ యూనివర్సిటీలో స్పాట్ అడ్మిషన్లు

అమీర్‌పేట, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): నాణ్యమైన విద్యాబోధన, నవతరానికి అవసరమైన కోర్సులను అందిస్తున్న అమెరికాకు చెందిన సుప్రసిద్ధ వేలాండ్ బాప్టిస్ట్ యూనివర్సిటీ భారత్‌కు తన సేవలను విస్తరించేందుకు స్పాట్ అడ్మిషన్లకు శ్రీకారం చుట్టిందని యూనివర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ బాబీహాల్, ఎన్‌రోల్‌మెంట్ మేనేజ్‌మెంట్ వైస్‌ప్రెసిడెంట్ డాక్టర్ డేనియల్ బ్రౌన్, డైరక్టర్ ఆఫ్ గ్లోబల్ ప్రాజెక్ట్స్ అలాస్కా రీజియన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అండ్ డీన్ డాన్ యాప్రే తెలిపారు. ఈ మేరకు శనివారం అమీర్‌పేటలోని ఓ హోటల్‌లో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వర్సిటీ అంతర్జాతీయ స్థాయికి విస్తరించాలన్న లక్ష్య సాధనలో భాగంగా హైదరాబాద్ విద్యార్థులకు ప్రవేశాలు కల్పిస్తోందన్నారు. ఈనెల 28న హోటల్ ఆదిత్య పార్క్‌లో ఉదయం 10-30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. వివరాల కోసం 6387139133 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

‘తహసీల్’ కార్యాలయంలో పాముకాటు

తాండూర్ రూరల్, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): వికారాబాద్ జిల్లా తాండూర్ తహసీల్దార్ కార్యాలయంలో జినుగుర్తి గ్రామానికి చెందిన పిట్ల నరేందర్ రికార్డు అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. శనివారం సాయంత్రం రికార్డు గదికి తాళం వేసేందుకు వెళ్లగా ఓ కట్లపాము ఆయన కాళ్లకు కాటేసింది. నరేందర్ వెంటనే అప్రమత్తమై పామును చంపేశాడు. కేకలు వేయడంతో కార్యాలయంలో ఉన్న మరో రికార్డు అసిస్టెంట్ బాబురావు, సర్వేయర్ మహేందర్, తోటి సిబ్బంది చికిత్స కోసం నరేందర్‌ను తాండూర్ జిల్లా ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.

సున్నితమైన పోలింగ్ కేంద్రాల గుర్తింపు, జాగ్రత్తలపై శిక్షణ

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో సున్నితమైన పోలింగ్ కేంద్రాల గుర్తింపు, జాగ్రత్తలపై సైబరాబాద్‌లోని స్టేషన్‌హౌస్ ఆఫీసర్లు, ఇతర అధికారులకు శిక్షణ ఇచ్చారు. పోలీస్ కమిషనర్ అవినాశ్ మహంతి ఆదేశాల మేరకు శనివారం సైబరాబాద్ కమిషనరేట్‌లోని మెయిన్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సున్నితమైన పోలింగ్ కేంద్రాలను గుర్తించడం, జిల్లా ఎన్నికల అధికారికి పంపించేందుకు రిపోర్టు సిద్ధం చేయడం, ఆయా ప్రాంతాల్లో ఓటు వేసేలా పౌరుల్లో అవగాహన కల్పించడం, శాంతిభద్రతలను కాపాడుతూ ఎన్నికల నిర్వహణకు తీసుకోవాల్సిన ఏర్పాట్లు, జాగ్రత్తల గురించి నిపుణులు వివరించారు.

మున్నూరు కాపులకు ప్రత్యేక ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి


అభివాదం చేస్తున్న మున్నూరుకాపు సంఘాల నాయకులు

పంజాగుట్ట, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో 50 లక్షలకు పైగా జనాభా ఉన్న మున్నూరుకాపులకు రూ.5వేల కోట్లతో ప్రత్యేక ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి, ప్రతి సంవత్సరం రెండు వేల కోట్ల నిధులను కేటాయించాలని తెలంగాణ మున్నూరుకాపు సంఘాలు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి. శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలంగాణ మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండా దేవయ్య పటేల్, మున్నూరుకాపు డెవలప్‌మెంట్ ఫోరం అధ్యక్షుడు ఎడ్ల రవి కుమార్, మున్నూరుకాపు యువత అధ్యక్షుడు బండి సంజీవ్ తదితరులు మాట్లాడారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో ప్రముఖ పాత్ర వహించిన మున్నూరుకాపులకు పది సంవత్సరాలుగా ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయ సహకారాలూ అందలేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల కన్నా ముందే కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఆర్వీమహేందర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వివిధ సంఘాల నాయకులు ఆరె దశరథం, తేళ్ల హరికృష్ణ, మహేందర్ పటేల్, జొన్నల సురేఖ, బండారి లత, ఉమారాణి, సుకన్య తదితరులు పాల్గొన్నారు.

మలేషియాలో పీజీ .. అదనంగా ఏడాది ఉండే అవకాశం!

హైదరాబాద్‌సిటీ, ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి): టెక్నాలజీ, మేనేజ్‌మెంట్, మెడిసన్ తదితర రంగాలలో తమ యూనివర్సిటీలకు అంతర్జాతీయంగా టాప్ 50 యూనివర్సిటీలలో స్థానం లభించిందన్నారు ఎడ్యుకేషన్ మలేషియా గ్లోబల్ సర్వీసెస్ (ఈఎంజీఎస్) సీఈఓ నోవి తాజుద్దీన్. నగరంలో మొదటిసారిగా బేగంపేటలోని ఓ హోటల్‌లో మలేషియా ఎడ్యుకేషన్ ఫెయిర్‌ను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఎంజీఎస్ సీఈఓ నోవి మాట్లాడుతూ తొలిసారిగా ఇండియాలో తాము ఈ రోడ్‌షోలను చేస్తున్నామన్నారు. ఇటీవలే భారతీయ విద్యార్థుల కోసం తమ ప్రభుత్వం పోస్ట్ గ్రాడ్యుయేట్ వీసా తీసుకొచ్చిందన్నారు. తమ విద్య ముగిసిన తరువాత కూడా ఓ సంవత్సరం పాటు విద్యార్థులు అక్కడ గడిపే అవకాశం ఉందన్నారు. అలాగే ఓ సంవత్సరం ఉద్యోగం చేసే అవకాశం కూడా లభిస్తుందన్నారు. మలేషియా హానరరీ కాన్సుల్ జనరల్, సౌత్ ఇండియా కె.శరవణ కుమార్ మాట్లాడుతూ మలేషియాలో అంతర్జాతీయ విద్యార్థులకు అపార అవకాశాలున్నాయన్నారు. కార్యక్రమంలో ఏసియా పసిఫిక్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్, సన్‌వే, తునుకు అబ్దుల్ రెహమాన్ యూనివర్సిటీ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ టెక్నాలజీ యూనివర్సిటీల ప్రతినిధులు పాల్గొన్నారు.





ఒప్పంద పత్రాలను మార్చుకుంటున్న గాంధీనగర్ ఐఐటీ, ఈసీఐఎల్ సంస్థల అధికారులు

గుజరాత్‌లోని గాంధీనగర్ ఐఐటీతో ఈసీఐఎల్ ఒప్పందం

కుషాయిగూడ, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి) : ఎలక్ట్రానిక్స్ రంగంలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఈసీఐఎల్ సంస్థ మరో భారీ పరిశోధన ప్రాజెక్టును దక్కించుకుంది. గుజరాత్ గాంధీనగర్‌లోని ఐఐటీతో అటానమస్ నేవిగేషన్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్/మెషీన్ లెర్నింగ్ (ఏఐ/ఎంఎల్) అప్లికేషన్‌ల రూపకల్పన, సెక్యూరిటీ విభాగానికి సంబంధించి ఇమేజ్ ప్రాసెసింగ్ టెక్నిక్స్ అంశాలలో సంయుక్తంగా పరిశోధనలు చేసేందుకు అంగీకరించింది. ఈమేరకు శనివారం గాంధీనగర్ ఐఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ రజత్ మూనా, ఈసీఐఎల్ పర్సనల్ డైరెక్టర్ డాక్టర్ అనేష్ కుమార్ శర్మ పరస్పరం ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. కాగా, ఈనెల 16న గాంధీనగర్ ఐఐటీలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రొఫెసర్ ఇన్‌చార్జ్ డాక్టర్ పి.మెహరోత్రా, ఈసీఐఎల్ జనరల్ మేనేజర్ సి.మురళీధర్ ఈ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు.

మలేషియాలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేస్తే.. అదనంగా ఒక సంవత్సరం ఉండే అవకాశం !

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి): ప్రపంచంలోనే అత్యుత్తమమైన యూనివర్సిటీలలో కొన్ని మలేషియాలో ఉన్నాయి. టెక్నాలజీ, మేనేజ్‌మెంట్, మెడిసన్ తదితర రంగాలలో తమ యూనివర్సిటీలకు అంతర్జాతీయంగా టాప్ 50 యూనివర్సిటీలలో స్థానం లభించిందన్నారు. ఎడ్యుకేషన్ మలేషియా గ్లోబల్ సర్వీసెస్ (ఈఎంజీఎస్) సీఈఓ నోవి తాజుద్దీన్. నగరంలో మొదటిసారిగా బేగంపేటలోని ఓ హోటల్‌లో మలేషియా ఎడ్యుకేషన్ ఫెయిర్‌ను శనివారం నిర్వహించారు. మలేషియాలో అత్యుత్తమ యూనివర్సిటీలలో 8 యూనివర్సిటీల ప్రతినిధులు హాజరైన ఈ ఎడ్యుకేషన్ ఫెయిర్‌కు నగరంలోని పలు మైనారిటీ కళాశాలల విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఈఎంజీఎస్ సీఈఓ నోవి మాట్లాడుతూ తొలిసారిగా ఇండియాలో తాము ఈ రోడ్‌షోలను చేస్తున్నామన్నారు. ఇప్పటికే చెన్నై, ఏపీలలో తమ ఎడ్యుకేషన్ ఫెయిర్ షోలను చేశామంటూ ఇక్కడ విద్యార్థుల నుంచి వస్తోన్న స్పందన అపూర్వమన్నారు. ఇటీవలే భారతీయ విద్యార్థుల కోసం తమ ప్రభుత్వం పోస్ట్ గ్రాడ్యుయేట్ వీసా తీసుకువచ్చిందంటూ, తమ విద్య ముగిసిన తరువాత కూడా ఓ సంవత్సరం పాటు విద్యార్థులు అక్కడ గడిపే అవకాశం ఉందన్నారు. అలాగే ఓ సంవత్సరం ఉద్యోగం చేసే అవకాశం కూడా లభిస్తుందన్నారు. మలేషియా హానరరీ కాన్సుల్ జనరల్, సౌత్ ఇండియా కె.శరవణ కుమార్ మాట్లాడుతూ మలేషియాలో అంతర్జాతీయ విద్యార్థులకు అపార అవకాశాలున్నాయన్నారు. కార్యక్రమంలో ఏసియా పసిఫిక్ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్, సన్వే, తునుకు అబ్దుల్ రెహమాన్ యూనివర్సిటీ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ టెక్నాలజీ యూనివర్సిటీల ప్రతినిధులు పాల్గొన్నారు.

సున్నితమైన పోలింగ్ కేంద్రాల గుర్తింపు.. తగిన జాగ్రత్తలపై అధికారులకు శిక్షణ

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో సైబరాబాద్‌లోని స్టేషన్ హౌస్ ఆఫీసర్లు, ఇతర అధికారులతో పోలీస్ కమిషనర్ అవినాశ్ మహంతి ఆదేశాల మేరకు శిక్షణా కార్యక్రమం జరిగింది. సున్నితమైన పోలింగ్ కేంద్రాలను గుర్తించే విషయమై శనివారం సైబరాబాద్ కమిషనరేట్‌లోని మెయిన్ కాన్ఫరెన్స్ హాలులో జరిగిన కార్యక్రమంలో కమిషనరేట్‌కు చెందిన 100 మంది అధికారులు హాజరయ్యారు. శిక్షణ కార్యక్రమంలో సెక్టార్ పోలీస్ అధికారులు, రెవెన్యూ సెక్టార్ అధికారుల సమన్వయంతో సున్నితమైన పోలింగ్ కేంద్రాలను గుర్తించడం, గుర్తించిన కేంద్రం సున్నితమైందని చెప్పడానికి కారణాలేంటనే అంశాలతో జిల్లా ఎన్నికల అధికారికి పంపించేందుకు రిపోర్టు సిద్ధం చేయడం, ఆయా ప్రాంతాల్లో ఓటు వేసేలా పౌరుల్లో అవగాహన కల్పించడం, శాంతిభద్రతలను కాపాడుతూ ఎన్నికల నిర్వహణకు తీసుకోవాల్సిన ఏర్పాట్లు, జాగ్రత్తల గురించి నిపుణులు వివరించారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.లక్ష్మీనారాయణ

యూజీసీ నిబంధనల ప్రకారమే సీనియర్ ప్రొఫెసర్లకు పదోన్నతులు

- ఓయూ రిజిస్ట్రార్ ప్రొ. లక్ష్మీనారాయణ

తార్నాక, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): సీనియర్ ప్రొఫెసర్ల పదోన్నతుల్లో అక్రమాలు జరిగాయంటూ పలు దినపత్రికల్లో వస్తున్న వార్తలు నిరాధారమైనవని ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.లక్ష్మీనారాయణ స్పష్టం చేశారు. ఈమేరకు ఓయూలోని గెస్ట్‌హౌస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యూజీసీ నిబంధనలకు అనుగుణంగానే పదోన్నతుల ప్రక్రియ జరిగిందని, జీవో నెం.15 అనుసరించి, యూజీసీ నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటించామన్నారు. ఏమైనా అనుమానాలుంటే అడ్మినిస్ట్రేటివ్ అధికారులను సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. ఎంతో పేరు ప్రఖ్యాతలున్న ఉస్మానియా విశ్వవిద్యాలయ ప్రతిష్ఠను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.

'బ్రెడ్ విన్నర్ స్కీం'లో అందరికీ ఉద్యోగం కల్పించాలి

హైదరాబాద్, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): సర్వీసులో ఉండి చనిపోయిన కార్మికుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించే 'బ్రెడ్ విన్నర్ స్కీం'లో దరఖాస్తుదారులందరికీ అర్హతల ఆధారంగా ఉద్యోగం ఇవ్వాలని ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ అధ్యక్షుడు వీరాంజనేయులు, ప్రధాన కార్యదర్శి వీఎస్‌రావు విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్‌కు శనివారం వారు వినతిపత్రం ఇచ్చారు. సుమారు దశాబ్ద కాలంగా ఆర్టీసీ విస్తరణ నిలిచిపోవడంతో బ్రెడ్ విన్నర్ స్కీంను అమలు చేయలేదని గుర్తుచేశారు. ఇటీవల కొంతమందిని రెగ్యులర్ ప్రాతిపదికన కాకుండా మూడేళ్ల కన్సాలిడేటెడ్ పేతో తీసుకున్నారని వారు పేర్కొన్నారు.

ముగిసిన సామూహిక కుంకుమార్చనలు

రాంగోపాల్‌పేట్, ఫిబ్రవరి 23 (ఆంధ్రజ్యోతి): లోక కల్యాణం, సౌభాగ్యం కోసం వందల మంది మహిళలు అమ్మవారి అనుగ్రహం కోసం సామూహిక కుంకుమార్చనకు శ్రీకారం చుట్టారు. సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయినీ మహాకాళి అమ్మవారి దేవస్థానంలో 20వ తేదీన ప్రారంభమయిన ఈ సామూహిక కుంకుమార్చనలు శనివారంతో ముగిశాయి.



సువాసిని పూజలు చేస్తున్న కార్పొరేటర్ చీర సుచిత్ర



ఉజ్జయినీ మహాకాళి, మాణిక్యాల అమ్మవార్ల మూల మూర్తులు

సువాసినీ పూజలు

అమ్మవారికి సామూహిక కుంకుమార్చనలతో పాటు ప్రతిరోజు సువాసిని పూజలు నిర్వహించారు. బ్రాహ్మణ ముత్తైదువులకు చీర, రవిక, పసుపు, కుంకుమలు పెట్టి హారతులు ఇచ్చి అమ్మవారి స్వరూపిణిగా పూజించారు. మహిళలు సౌభాగ్యవతులుగా, నిండు నూరేళ్ళు జీవించాలని పూజలు చేశారు.



అడ్డగుట్టలో మార్కండేయ విగ్రహ రథోత్సవంలో హారతి పడుతున్న మహిళలు

భక్తిశ్రద్ధలతో మార్కండేయ రథోత్సవం

అడ్డగుట్ట, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): అడ్డగుట్టలో మార్కండేయ సహిత శివపంచాయతన విగ్రహ శిఖర, ధ్వజస్తంభ యంత్ర ఉత్సవాలు మొదటిరోజు ఘనంగా జరిగాయి. శ్రీ జయగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం నుంచి ప్రతిష్ఠ జరిగే శ్రీ మార్కండేయ దేవాలయానికి లింగంతోపాటు స్వామివార్ల విగ్రహాల ఊరేగింపులో కమిటీ ప్రతినిధులతోపాటు అడ్డగుట్ట ప్రజలు కలిసి దీపారాధనతో మంగళ వాయిద్యాలతో జై మార్కండేయ నినాదాలు చేస్తూ యాగశాల వరకు చేరుకున్నాయి. వేదపండితులైన రఘుస్వామి వేద పండితులు గోపూజ, గణపతి, పంచగవ్యపాశన, దీక్షధారణ అఖండ దీపారాధన వాస్తుపూజ, అగ్నిప్రతిజ్ఞ నవగ్రహ క్షేత్రపాల వంటి ప్రత్యేక పూజలు మొదటిరోజు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు కత్తుల సుదర్శన్, కల్లెపల్లి రాజు, దేవాలయ కమిటీతో పాటు పద్మశాలి సంఘం అడ్డగుట్ట డివిజన్ ప్రధాన కార్యదర్శి అడెపు శ్రీరాములు, కోశాధికారి తమ్మల శంకర్ పాల్గొన్నారు.

సంగీత విద్వాంసులు శేషాచారి కన్నుమూత



పద్మారావునగర్, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి) : కర్నాటక సంగీత విద్వాంసులు డి.శేషాచారి (66)శనివారం సాయంత్రం మరణించారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. సికిందరాబాద్ పద్మారావునగర్ శ్రీనివాస్ నగర్ కాలనీలో నివసిస్తున్న శేషాచారి కొంత కాలంగా కేన్సర్‌తో బాధపడుతున్నారు. అకస్మాత్తుగా శనివారం సాయంత్రం ఆరోగ్యం క్షీణించి కన్నుమూశారు. శేషాచారి, రాఘవాచారి ఇరువురు సోదరులు కూడా కర్నాటక సంగీతంలో విద్వాంసులు. దేశ, విదేశాల్లో అనేక సంగీత కచేరీలు నిర్వహించారు. వీరికి హైదరాబాద్ బ్రదర్స్‌గా పేరుంది. 25వ తేదీ ఆదివారం బన్సిలాల్‌పేట్ హిందూ స్మశానవాటికలో శేషాచారి అంత్యక్రియలు జరుగుతాయని ఆయన కుమారుడు శ్రీనివాస్ తెలియజేశారు.

ఈశ్వరీబాయి సేవలు చిరస్మరణీయం

మాజీ మంత్రి డాక్టర్ గీతారెడ్డి

మారేడ్‌పల్లి, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి) : దివంగత ఎమ్మెల్యే బిడ్డగా పుట్టడమే తన అదృష్టమని మాజీ మంత్రి డాక్టర్ జె.గీతారెడ్డి అన్నారు. శనివారం తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఈశ్వరీబాయి మెమోరియల్ ట్రస్ట్ పర్యవేక్షణలో జె.ఈశ్వరీబాయి 33వ వర్ధంతిని పురస్కరించుకొని మారేడ్‌పల్లి సెయింట్ జాన్స్ చౌరస్తాలో గల ఈశ్వరీబాయి విగ్రహానికి, చిత్రపటానికి జె.గీతారెడ్డితో పాటు పలువురు ప్రముఖులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంతకు ముందు మాజీ దివంగత ఎమ్మెల్యే జి.లాస్యనందిత శుక్రవారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందడం పట్ల రెండు నిమిషాలపాటు మౌనం పాటించారు. కార్యక్రమంలో డాక్టర్ రామచంద్రారెడ్డి, సీనియర్ నాయకులు మేఘనారెడ్డి, లింగస్వామి, దయానంద్, రాయప్ప, బాలకృష్ణ, విజయ్, లక్ష్మీనారాయణ, రమణ, నర్సింహ, మహేష్‌రాజ్, ఉమేష్, మహేష్, నార్సింగ్ రావుతో పాటు గీతా నర్సింగ్ హోమ్ కళాశాల విద్యార్థులు, డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి) : రైలుకు ఎదురుగా వచ్చిన ఓ గుర్తుతెలియని వ్యక్తి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న ఘటన మౌలాలి రైల్వే స్టేషన్ సమీపంలో చోటుచేసుకుంది. సికింద్రాబాద్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ డేవిడ్ రాజు తెలిపిన వివరాల ప్రకారం... మౌలాలి రైల్వే స్టేషన్ సమీపంలోని ఏ క్యాబిన్ వద్ద గుర్తుతెలియని 45ఏళ్ల వ్యక్తి సికింద్రాబాద్ వైపు వస్తున్న రైలుకు ఎదురుగా వచ్చి రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సమాచారం అందుకున్న సికింద్రాబాద్ రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదని రైల్వే పోలీసులు తెలిపారు. కేసు దర్యాప్తులో ఉంది.

రైలు ఢీకొని వ్యక్తి మృతి



మృతిచెందిన హరిబాబు

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి) : రైలు పట్టాల వెంట నడుచుకుంటూ వెళుతున్న వ్యక్తిని రైలు ఢీకొని అక్కడికక్కడే మరణించిన ఘటన జెమ్స్ స్ట్రీట్ సమీపంలో జరిగింది. సికింద్రాబాద్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ డేవిడ్ రాజు తెలిపిన వివరాల ప్రకారం సికింద్రాబాద్ బోలక్‌పూర్ ప్రాంతానికి చెందిన జక్కుల హరిబాబు సికింద్రాబాద్ - జెమ్స్ స్ట్రీట్ రైల్వే స్టేషన్‌ల మార్గమధ్యలో రైలు పట్టాల వెంట నడుచుకుంటూ వెళుతుండగా ప్రమాదవశాత్తు రైలు ఢీకొని బలమైన గాయాలతో అక్కడికక్కడే మరణించాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

రాష్ట్రస్థాయి ఇన్‌స్పైర్ సైన్స్ పోటీలకు ఎంపిక



వీల్ చైర్‌తో ఇంద్రజిత్

బోయిన్‌పల్లి, ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి): ప్రతిష్ఠాత్మక 2024 రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ పోటీలకు సెయింట్ పీటర్స్ ఉన్నత పాఠశాల బోయిన్‌పల్లికి చెందిన 10వ తరగతి విద్యార్థి ఇంద్రజిత్ ఎంపికయ్యాడు. ఇన్‌స్పైర్ మనక్ పేరిట రాష్ట్రస్థాయి ప్రతిభా అవార్డుల ప్రదానోత్సవాలు సీబీఎస్ఈ జాతీయ విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. ఈ క్రమంలో 2023 వరకు తెలంగాణలోని సీబీఎస్ఈ పాఠశాలలో చదువుతున్న 127మంది ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఇటీవల ఆన్‌లైన్ విధానంలో ఎంపికచేశారు. అందులోంచి రెండురోజుల క్రితం 13మంది అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేశారు. అందులో సెయింట్ పీటర్స్ పాఠశాల విద్యార్థి ఇంద్రజిత్ తయారు చేసిన బ్యాటరీతో నడిచే వీల్‌చైర్‌ను ఇన్‌స్పైర్ సైన్స్ పోటీల నిర్వాహకులు టాప్ వన్‌గా ఎంపిక చేశారు. రోగులను, వికలాంగులను తరలించడానికి ఈ వీల్‌చైర్లు ఉపయోగించడానికి ఎంతో తేలికగా ఉంటుంది. పాఠశాలలో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్న జిల్లా విద్యాశాఖ అధికారులు ధర్మేందర్‌రావు, ఆర్.రోహిణి, పాఠశాల యాజమాన్యం, సెయింట్ పీటర్స్ ఉన్నత పాఠశాల అధిపతి అల్ఫోన్స్‌రెడ్డి, అకాడమి డైరెక్టర్ టి.అరుణరెడ్డి ఇంద్రజిత్‌ను ఘనంగా అభినందించి సత్కరించారు.

కో-ఆపరేటివ్ రంగం బలోపేతానికి కృషి : తుమ్మల



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి తుమ్మల

రాంనగర్, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కో-ఆపరేటివ్ రంగాన్ని బలోపేతం చేసేందుకు ప్రభుత్వపరంగా కృషి చేస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. కో-ఆపరేటివ్ రంగం అభివృద్ధికి ఉద్యోగులు కూడా కృషి చేయాలన్నారు. శనివారం బాగ్‌లింగంపల్లిలోని ఆర్టీసీ కల్యాణమండపంలో ఆలిండియా కో-ఆపరేటివ్ బ్యాంక్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ 8వ జాతీయ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. తుమ్మల మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి తాము ఇచ్చిన హామీల అమలు కోసం కృషి చేస్తున్నామన్నారు. ఎర్రజెండా లేకపోతే ఈ ట్రేడ్ యూనియన్స్ కూడా లేవని గుర్తుచేశారు. కో-ఆపరేటివ్ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగుల డిమాండ్లు ఆమోదయోగ్యమైనవని, పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ కో-ఆపరేటివ్ బ్యాంకులు రైతులకు ఎంతో మేలు చేస్తున్నాయన్నారు. ప్రభుత్వ బ్యాంకులతోపాటు కో-ఆపరేటివ్ బ్యాంకులను కూడా బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఏఐబీఈఏ జాతీయ కార్యదర్శి బి.ఎస్.రాంబాబు, ఆలిండియా కో-ఆపరేటివ్ బ్యాంక్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ.సురేందర్, నాయకులు మహేందర్‌రెడ్డి, నాగభూషణయ్య, డాక్టర్ మురళీధర్, దేవేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

లక్ష పసుపు కొమ్ములతో పూజ

రెజిమెంటల్‌బజార్,ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి): మాఘమాసంలో వచ్చే శుద్ధ పౌర్ణమి సందర్భంగా కుమ్మరిగూడలోని రాజరాజేశ్వరి దేవాలయంలో అమ్మవారికి లక్ష పసుపు కొమ్ములతో ప్రత్యే పూజలు నిర్వహించారు. గర్భగుడిని పసుపు కొమ్ములతో అలంకరించారు. అనంతరం లలితా సహస్రనామ పారాయణ చేశారు. తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు వీరలక్ష్మీ,ఎస్ఎస్ కుమారి,ప్రభావతి,సత్సంగ్ అధ్యక్షురాలు బొగ్గారపు విజయలక్ష్మీ,ప్రధాన కార్యదర్శి రాజేశ్వరి,కోశాధికారి అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యలపై వెంటనే స్పందించాలి



విద్యుత్ ఉద్యోగుల సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఈ రవికుమార్

పద్మారావునగర్,ఫిబ్రవరి,24,(ఆంధ్రజ్యోతి) : ప్రజల నుంచి వచ్చే విద్యుత్ సమస్యలు, ఫోన్ కాల్స్‌పై వెంటనే స్పందించాలని టీఎస్ఎస్‌పీడీసీఎల్ సికిందరాబాద్ సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ రవికుమార్ అన్నారు. ప్యారడైజ్ డివిజన్ కార్యాలయంలో శనివారం జరిగిన విద్యుత్ అధికారులు, సిబ్బంది సమావేశంలో ఆయన మాట్లాడుతూ... వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని డిప్యూటీ సీఎం, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క, విద్యుత్ శాఖ సీఎండి ముశారఫ్ అలీల ఆదేశాల మేరకు ప్రత్యేక సమావేశాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. ప్యారడైజ్ డివిజన్ ఇంజనీర్ శ్రీధర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏడీఈలు శివ, దుర్గాప్రసాద్, మహేశ్ కుమార్, చంద్రశేఖర్, విజయ్‌కుమార్, సురేశ్, లైన్‌మెన్లు పాల్గొన్నారు.



నగరంలో శనివారం కంట్రీక్లబ్‌లో జరిగిన గ్లోబల్ పినాకిల్ అవార్డుల ప్రదానంలో సినీ నటుడు భానుచందర్, వేణుగోపాలచారి తదితరులు

ఏ రంగంలో ఉన్నా మానవతా విలువలు పాటించాలి

- హీరో భానుచందర్, మాజీ ఎమ్మెల్యే వేణుగోపాలచారి

బేగంపేట, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): ఏ రంగంలో ఉన్నా మానవతా విలువలను పాటించినప్పుడే ఆ వ్యక్తికి, సంస్థకు గుర్తింపు వస్తుందని సినీ హీరో భానుచందర్, మాజీ ఎమ్మెల్యే వేణుగోపాలచారి, విశ్రాంత ఐఏఎస్ విద్యావేత్త లక్ష్మీకాంతం, ఇండియన్ రోలర్ స్కేటర్ అనూప్‌యమాలు అన్నారు. శనివారం బేగంపేట కంట్రీక్లబ్‌లో తెలంగాణ బిగ్గెస్ట్ బ్రాండ్ అవార్డ్స్-24 కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. గ్లోబల్ పినాకిల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు రంగాలకు చెందిన నిపుణులకు సినీ హీరో భానుచందర్, మాజీ ఎమ్మెల్యే వేణుగోపాలచారి, విశ్రాంత ఐఏఎస్ విద్యావేత్త లక్ష్మీకాంతం, ఇండియన్ రోలర్ స్కేటర్ అనూప్ యమాలు ఈ అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యక్తులు, సంస్థలు సేవా భావాన్ని పెంపెందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిగ్గెస్ట్ బ్రాండ్ అవార్డ్స్ -24 డైరెక్టర్ రిషిత రుమళ్ల తదితరులు పాల్గొన్నారు.

ఎయిర్‌పోర్టుల తరహాలో రైల్వేస్టేషన్‌ల ఆధునికీకరణ

26న ప్రధాని చేతుల మీదుగా శంకుస్థాపన

హైదరాబాద్, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): ఎయిర్‌పోర్టుల తరహాలో రైల్వే స్టేషన్లను ఆధునీకరించనున్నట్టు దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ తెలిపారు. జోన్ పరిధిలో సుమారు రూ.1800కోట్ల అంచనా వ్యయంతో ప్రతిపాదించిన, పూర్తి చేసిన పనులకు ఫిబ్రవరి 26న ప్రధాని నరేంద్రమోదీ శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయనున్నట్టు ఆయన పేర్కొన్నారు. శనివారం రైల్ నిలయంలో అరుణ్‌కుమార్ జైన్ విలేకరులతో మాట్లాడుతూ తమ జోన్ పరిధిలో సుమారు రూ.925కోట్ల వ్యయంతో 57 రైల్వే స్టేషన్‌లను ఆధునీకరించనున్నట్టు తెలిపారు. ఇందులో తెలంగాణలో 15 స్టేషన్‌లు, ఆంధ్రప్రదేశ్‌లో 34 స్టేషన్లను అమృత్ స్టేషన్‌ల కింద అభివృద్ధి చేయనున్నట్టు వివరించారు. తెలంగాణలో చేపట్టనున్న అమృత్ స్టేషన్‌ల అభివృద్ధి కోసం రూ.230కోట్లకు పైగా నిధులు వ్యయం చేయనున్నారు. ప్రధానంగా దేశ వ్యాప్తంగా రైల్వే స్టేషన్‌లను ఎయిర్‌పోర్టుల మాదిరిగా అభివృద్ధి చేసే లక్ష్యంతో కోట్లాది నిధులతో సౌకర్యాలను మెరుగుపరిచి ఆధునీకరించనున్నట్టు తెలిపారు.

యువకుడి ఆత్మహత్య



మహేష్ మృతదేహం

బౌద్ధనగర్, ఫిబ్రవరి 24(ఆంధ్రజ్యోతి): మద్యానికి బానిసైన ఓ యువకుడు ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చిలకలగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై సబిత తెలిపిన వివరాల ప్రకారం సీతాఫల్‌మండి మేడిబావికి చెందిన ఆర్.మహేష్(33) ఆటో డ్రైవర్. ఇతనికి వివాహం కాలేదు. తల్లి అండాళ్లు సికింద్రాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ఆయాగా పనిచేస్తుంది. శుక్రవారం రాత్రి తల్లి అండాళ్లు విధులకు వెళ్లగా మహేష్ రూమ్‌లో పడుకున్నాడు. శనివారం ఉదయం 10గంటలకు డ్యూటీ నుంచి ఇంటికి వచ్చిన అండాళ్లుకు కుమారుడు తలుపు తీయలేదు. దీంతో కిటికీలో నుంచి చూడగా మహేష్ చీరతో ఫ్యాన్‌కు ఉరివేసుకుని వేలాడుతూ కనిపించాడు. స్థానికుల సహాయంతో కిటికీ పగలగొట్టి మహేష్‌ను కిందకు దించగా అప్పటికే మృతి చెందాడు. తల్లి అండాళ్లు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసును నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



మారేడ్‌పల్లి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో శనివారం మాఘమాస పౌర్ణమిని పురస్కరించుకొని శ్రీ భక్తాంజనేయ స్వామి వారిని ప్రత్యేకంగా సింధూరంతో అలంకరించారు.

\- మారేడ్‌పల్లి, ఆంధ్రజ్యోతి

సనత్‌నగర్‌లో బీజేపీ విజయ సంకల్ప యాత్ర

పద్మారావునగర్, ఫిబ్రవరి 24,(ఆంధ్రజ్యోతి) : బీజేపీ ప్రభుత్వాన్ని కేంద్రంలో మరోమారు అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రజలలోకి వెళ్ళేందుకై ఫిర్ ఏక్ బార్ మోడీ నినాదంతో విజయ సంకల్ప యాత్రను ఈనెల 26న సనత్ నగర్ నియోజకవర్గం నుంచి ప్రారంభిస్తున్నామని బీజేపీ మహంకాళి సికిందరాబాద్ జిల్లా అధ్యక్షుడు బూర్గుల శ్యాంసుందర్‌గౌడ్ అన్నారు. శనివారం పద్మారావు నగర్ కౌతా కామకోటి కల్యాణ నిలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మోండా మార్కెట్‌లోని సొలాపూర్ స్వీట్‌హౌస్, అమీర్‌పేట్‌లోని సత్యం థియేటర్ వద్ద రెండు కార్నర్ పబ్లిక్ మీటింగులను నిర్వహిస్తామని తెలిపారు. బీజేపీ నాయకులు ఎం.సారంగపాణి, టి.రాజశేఖరరెడ్డి పాల్గొన్నారు.

సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగమంటూ మోసం

- ఇద్దరి అరెస్ట్.. మరొకరు పరారీ



శివప్రసాద్



రంగాపార్థుడు

హైదరాబాద్ సిటీ, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): నకిలీ ఆఫర్ లెటర్‌లు సృష్టిస్తూ ఎంతోమంది నిరుద్యోగులను బురిడీ కొట్టించి భారీగా డబ్బులు దండుకున్న ఇద్దరు నిందితులను సైబరాబాద్ సైబర్ క్రైం పోలీసులు అరెస్టు చేశారు. మరో వ్యక్తి పరారీలో ఉన్నాడు. వివరాలు ఇలా.. ప్రకాశం జిల్లా మద్దిపాడు ప్రాంతానికి చెందిన ముచ్చు శివప్రసాద్ (32), ధన్‌రాజ్, బట్టగిరి రంగాపార్థుడు(26)లు డబ్ల్యుఎన్ఎస్ గ్లోబల్ సర్వీసెస్ పేరిట ఉన్న కంపెనీని.. అదే పేరిట ఆన్‌లైన్‌లో సృష్టించి జాబ్‌ఫ్రాడ్‌కు తెరలేపారు. నకిలీ ఆఫర్ లెటర్‌లు సృష్టించి నిరుద్యోగుల నుంచి భారీగా డబ్బులు దండుకుంటున్నారు. ఓ బాధితుడికి గత నెల 26న ఓ కాల్ వచ్చింది. డబ్ల్యుఎన్ఎస్ గ్లోబల్ సర్వీసెస్‌లో అసోసియేట్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ జాబ్ ఉందని, ఆసక్తి ఉంటే సర్టిఫికెట్లు పంపించాలని సూచించారు. ఉద్యోగం రావాలంటే రూ.1.60లక్షలు చెల్లించాల్సి ఉంటుందని.. తొలుత రూ.20 వేలు, ఆఫర్ లెటర్ వచ్చిన తర్వాత మిగతా డబ్బులు చెల్లించాల్సి ఉంటుందని మరో కాల్ ద్వారా వివరించారు. వారు చెప్పినట్టే రూ.20వేలు వారు చెప్పిన ఖాతాకు బాధితుడు పంపించేశాడు. మరుసటి రోజే ఇంటర్వ్యూ ఉందని, ఆన్‌లైన్‌లో ఇంటర్వ్యూ చేసినట్లు నటించి అతడు సెలెక్ట్ అయినట్లు మరుసటి రోజు (జనవరి 27న) ప్రకటించేశారు. జనవరి 29న అతడి చేతికి నకిలీ ఆఫర్ లెటర్ కూడా వచ్చేసింది. బాధితుడు మిగతా డబ్బులు కూడా ఇచ్చేశాడు. ఆ తర్వాత హైటెక్ సిటీ అడ్రస్‌తో ఉన్న డబ్ల్యు ఎన్ఎస్ గ్లోబల్ సర్వీసెస్ పేరిట కంపెనీ ఉన్న అడ్రస్‌పై వెళ్లగా అక్కడి అధికారులు ఆ లెటర్ తమది కాదని.. ఎవరో మోసం చేశారని స్పష్టం చేశారు. అతడికి కాల్స్ వచ్చిన నెంబర్లకు కాల్ చేయగా ఎవరూ స్పందించలేదు. మోసపోయానని గ్రహించిన బాధితుడు సైబర్ క్రైం పోలీసులను ఆశ్రయించాడు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు శివప్రసాద్, రంగాపార్థుడులను అరెస్టు చేశారు. వారి నుంచి మూడు సెల్‌ఫోన్‌లు, ల్యాప్‌టాప్, బ్యాంక్ పాస్ బుక్, రూ.25వేల నగదు స్వాధీనం చేసుకున్నారు. మరో నిందితుడు ధన్‌రాజ్ కోసం గాలిస్తున్నారు. నిందితులపై ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో 12 కేసులు నమోదైనట్లు పోలీసులు గుర్తించారు. బాధితులు ఇంకా చాలామంది ఉంటారని.. వారు కూడా ముందుకు వచ్చి ఫిర్యాదులు చేయాలని పోలీసులు సూచించారు.

వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

బోయిన్‌పల్లి, ఫిబ్రవరి 24 (ఆంధ్రజ్యోతి): కంటోన్మెంట్ ప్రాంతం బోయిన్‌పల్లి న్యూసిటీ కాలనీలో ప్రఖ్యాతిగాంచిన వేంకటేశ్వరస్వామి దేవస్థానం 22వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఆలయ చైర్మన్ జంపన్న ప్రతాప్, ప్రెసిడెంట్ నారాయణ, సలహాదారుడు హరగోపాల్‌ల ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లతో అంగరంగ వైభవంగా పండుగ వాతావరణంలో ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో ఆలయ ప్రాంగణంతోపాటు ఆలయ పురవీధులను స్వాగత తోరణాలతోపాటు రంగు రంగుల విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. శనివారం ప్రత్యేక హోమాలు, అభిషేకాలు మహా హారతుల అనంతరం ఆలయ ప్రధాన అర్చకుడు పవన్‌స్వామి, అర్చకులు దీపక్‌స్వామి, శ్రీధర్ స్వాములు అలంకరించిన ముత్యాల వస్త్రాల అలంకరణతో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు భక్తిపారవశంలో మునిగిపోయారు. రథయాత్రలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని సనాతన ధర్మాన్ని కాపాడాలని తెలిపారు. కార్యక్రమంలో బోర్డు మాజీ సభ్యురాలు, జంపన విద్యావతి, ఆలయ కమిటీ సభ్యులు రామ్మోహన్, సాంబశివరావు, నర్సింగరావు, పెంటారెడ్డి, యాదయ్య, ఆత్మానంద్ రెడ్డి, సుధీర్‌లతో పాటు బీజేపీ నాయకులు శ్రీగణేష్, నరేష్ పాల్గొన్నారు.

ఇంకా షాక్‌లోనే..

(5వ పేజీ తరువాయి)

ఫలితం లేకుండా పోయింది.' అంటూ తల్లి గీత కన్నీటి పర్యంతమవుతున్నారు. ఆమె ఇక లేదన్న వాస్తవాన్ని జీర్ణించుకోలేక దుఃఖసాగరంలో మునిగిపోతున్న తల్లి గీతను చూసి ప్రతి ఒక్కరి గుండె తరుక్కుపోతోంది.

దుఃఖ సంద్రంలో నివేదిత

లాస్య నందిత సగం ప్రాణంగా, మంచి అక్కగా అందరికీ సుపరిచితురాలైన నివేదిత పరిస్థితి మరీ దయనీయంగా మారింది. లాస్య మరణ వార్త విన్నప్పటి నుంచి నివేదిత రోదిస్తూనే ఉన్నారు. ఎవరు పలకరించినా దుఃఖం కట్టలు తెంచుకుంటోంది. కార్ఖానాలోని సాయన్న నివాసానికి వచ్చే ప్రతి ఒక్కరినీ అక్కాచెల్లెళ్లు నివేదిత, లాస్య నందితలు ఆప్యాయంగా పలకరిస్తుంటారు. లాస్య మృతితో నివేదిత దిగ్భ్రాంతికి గురయ్యారు. ఆ క్షణం నుంచి ఈ క్షణం వరకూ రోదిస్తూనే ఉన్నారు. సాయన్న ఇంట్లో కాలు పెట్టగానే నవ్వుతూ దర్శనమిచ్చే అక్కాచెల్లెళ్లలో చెల్లి ఇక లేదన్న వాస్తవాన్ని జీర్ణించుకోలేక జనం కూడా నిర్వేదానికి గురవుతున్నారు.